ఆస్పత్రి ఆవరణలో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నాణ్యమైన వైద్య సేవలందించాలి

మహదేవపూర్, ఏప్రిల్ 23 : రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించాలని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వైద్యులను ఆదేశించారు. మం గళవారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవ లపై ఆరా తీశారు. వార్డులు, పరిసరాలను పరిశీలించారు. రోగులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూడాలన్నారు. డయాల సిస్ కేంద్రంలోని సౌకర్యాలను పరిశీలిం చారు. ప్రస్తుతం ఉన్న బోర్ నుంచి సరిపడా నీరు రావడంలేదని తెలుసుకొని మరో బోర్ వేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ఆయన వెంట సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశే ఖర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, వైద్యులు ప్రవీణ్, మాధవి, ఆర్డ బ్ల్యూఎస్ ఏఈ వినయ్, మిషన్ భగీరథ ఏఈ కల్యాణ్, సిబ్బంది ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల తనిఖీ

కాటారం : మండలంలోని ధన్వాడ, రేగు లగూడెం, గంగారం, శంకరంపల్లి గ్రామా ల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగ శవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆక స్మికంగా తనిఖీ చేశారు. గన్నీ సంచులు, వస తులపై నిర్వాహకులను అడిగి తెలుసుకు న్నారు. కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడ వకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. నేల మీద టార్పాలిన్ లే దా ప్లాస్టిక్ సంచులు వేసి ధాన్యాన్ని ఆరబె ట్టాలన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ సీఈ వో సతీశ్, ఇన్‌చార్జిలు అమీన్, సాంబమూ ర్తి, నిరంజన్, రైతులు లింగమూర్తి, తిరుప తి, మల్లయ్య, రాజయ్య తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

గణపురం, ఏప్రిల్ 23 : మండలంలోని మైలారం గ్రామపంచాయతీ శివారులో పర కాల-భూపాలపల్లి జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి చెందిన కొలిపాక రాజు, మల్యాల అనిల్, కేంబర్తి భానుచందర్ రేగొండ మండలంలో సుతారి పని ముగించుకుని స్వగ్రామానికి బైక్‌పై వస్తున్న క్రమంలో ముందు వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని ఢీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమీపంలో ఉన్న వారు 108లో చికిత్స నిమిత్తం ములుగు ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసు కున్న ఎస్ఐ మచ్చ సాంబమూర్తి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎకో పార్క్ భూమితో సంబంధం లేదు

- ప్రభుత్వ భూములను కాపాడిన చరిత్ర నాది
- అటవీ అధికారులతో సుప్రీంకోర్టులో రీ అప్పీల్ వేయించింది నేనే..
- ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రచారం చేయొద్దనే అక్రమ అరెస్ట్‌లు
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 23 : జయశంకర్ ఎకో పార్క్ భూమి విషయంలో తన పాత్ర ఉందని అధికార పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఆ భూమితో తనకు సంబంధం లేదని, కావాలనే అభాండాలు వేస్తున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ తాను ఎకో పార్క్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ఈ భూమి విషయమై ఓ ప్రైవేట్ వ్యక్తికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇస్తే, తాను అటవీ శాఖ అధికా రులతో సుప్రీంకోర్టులో రీ అప్పీల్ వేయించాన న్నారు. ఈ అప్పీల్‌తోనే ప్రస్తుతం అటవీ శాఖకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. భూపాల పల్లిలో ప్రభుత్వ ఆస్తులను కాపాడిన చరిత్ర తన కుందన్నారు. ఈ భూమిపై స్థానిక ఎమ్మెల్యే పెట్టుబడిదారులైన రియల్ ఎస్టేట్ బ్రోకర్ల కన్ను పడిందని, పోలీసులు, అధికారులు పూర్తి విచా రణ జరపాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రచారం చేయకూడదనే తమ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనా యిస్తున్నారన్నారు. ఇటీవల భూపాలపల్లి ము న్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబును జైలుకు పంపారని, ఇప్పుడు సర్వే నంబర్ 186/1 భూమిలో ఏదో చేశారని తమ కార్యక ర్తలు కట్ల పూర్ణచందర్, మోకిడి సురేశ్‌ను అరెస్ట్ చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పోలీసు యం త్రాంగాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ అరెస్ట్‌లను ప్రోత్సహిస్తున్నాడన్నారు. ఈ భూమి విషయం కోర్టులో విచారణలో ఉందని, కలెక్టర్ అనుమ తితోనే అందులో లే అవుట్ చేసినట్లు తనకు సమాచారం ఉందన్నారు. ప్రస్తుత ఫిర్యాదుదా రులపై మోకిడి సురేశ్ ఆధారాలతో గతంలో ఫిర్యాదు చేస్తే వారిపై కేసులు నమోదయ్యాయ ని, ఒకటే ఆస్తిపై రెండు కేసులు పెట్టడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ఎస్పీ, జిల్లా జడ్జి ఈ విషయమై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్లు, జడ్పీటీసీలను భయపెట్టి, బలవంతంగా అధికార పార్టీలో చేర్పించుకుం టున్నారని గండ్ర ఆరోపించారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, ఎంపీపీ మండల లావణ్యా విద్యాసాగర్‌రెడ్డి, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, నాయకులు సెగ్గం సిద్ధు, మండల రవీం దర్‌రెడ్డి, బీబీ చారి, మాడ హరీశ్‌రెడ్డి, గడ్డం కుమార్‌రెడ్డి, కరీం, కరాటే శ్రీనివాస్, తిరుపతి, బుర్ర రాజు, ప్రేమ్‌కుమార్, మోకిడి అశోక్, శ్రీకాంత్ పటేల్, దిలీప్ పాల్గొన్నారు.

భయపెట్టి పార్టీలో చేర్చుకుంటున్నరు

- రాష్ట్రాభివృద్ధికి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 23 : కార్య కర్తలను భయపెట్టి, ప్రలోభపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణం లోని మంజూర్‌నగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి, హనుమాన్ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని నాగారం, అజాంనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ ప్రజలకు మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో, ఇప్పుడు పరిపాలన ఎలా ఉందో ప్రజలు గ్రహించాలని, కాంగ్రెస్ మెడలు వంచి ఇచ్చిన హామీలు నెరవేర్చేం దుకు బీఆర్ఎస్ అభ్యర్థిని అధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. నాగారంలో తన సొంత డబ్బులతో పంట పొలాలకు రోడ్లు వేశానని ప్రజలకు గండ్ర గుర్తు చేశారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యక ర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రూ. 12 కోట్లతో కొడవటంచ ఆలయ అభివృద్ధి

భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

రేగొండ, ఏప్రిల్ 23 : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విలసిల్లుతున్న లక్ష్మీన రసింహస్వామి ఆలయాన్ని రూ. 12 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా తెలి పారు. మంగళవారం మండలం లోని కొడవటంచలోని ఆలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చేపట్టాల్సిన అభి వృద్ధి పనులపై దేవాదాయశాఖ సిబ్బం దితో చర్చించారు. పలు నిర్మాణాలకు సంబంధించిన ప్రదేశాలను ఈఓ మహేశ్, అర్చకులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 900 ఏళ్ల చరిత్ర కలిగిన నరసింహస్వామి ఆలయంలో భక్తు లకు సదుపాయాలు కల్పించేందుకు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. వీటి ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. జనవరి నాటికి పనులు పూర్తి చేయా లిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రూ 3.77 కోట్లతో గర్భాలయ పునర్నిర్మాణం, విమాన గోపురం, అర్ధ, మహా మండపం, రూ.5 లక్షలతో అద్దాల మండపం, రూ. 1.10 లక్షలతో అశ్వార్ నిలయం, రూ. 7.50 లక్షలతో పాకశాల, రూ. 40 లక్షలతో అన్న దాన సత్రం, రూ. 30 లక్షలతో క్యూలైన్లు, రూ. 15 లక్షలతో డ్రైనేజీ, రూ. 5.50 కోట్లతో 11 కాటేజీలు, రూ. 50 లక్షలతో సాలహార ప్రహారీ, రూ. 30 లక్షలతో ఓహెచ్‌ఆర్ ట్యాంక్, రూ. 50 లక్షలతో కార్యాలయం,

ఆలయ పునర్‌నర్మాణ పనుల వివిరాలు ఆడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

రూ. 50 లక్షలతో అర్చక గృహాలు నిర్మించను న్నట్లు కలెక్టర్ తెలిపారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యంగా వ్యవహ రించొద్దని కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. గ్రామాల్లో నిత్యం తాగునీటి సరఫరా చేయా లని ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని రావులపల్లె, చెంచుపల్లె గ్రామాల్లో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో కొనసా గుతున్న ఉపాధి, నర్సరీలు, ఆదర్శ పాఠశా లల పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానా కాలంలో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, నర్సరీల నిర్వహణ సక్ర మంగా ఉండాలన్నారు. ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి సామ్యూల్, ఎంపీ డీవో వెంకటేశ్వర్‌రావు తదితరులున్నారు.

శిఖం భూములు ఆక్రమిస్తే కేసులు

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

మల్లూరు శివారులోని అత్త, కోడలు చెరువుల పరిశీలన

అధికారులు, రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మంగపేట, ఏప్రిల్ 23 : చెరువుల శిఖం భూములు ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మండలంలోని మల్లూరు సమీప అత్త, కోడలు చెరువులను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువు శిఖం భూములను పూర్తిగా సర్వే నిర్వ హించాలని, ఎవరైనా ఆక్రమించినట్లు తేలితే కేసులు నమోదు చేయాలని తహసీల్దార్ వీరస్వా మిని ఆదేశించారు. వెంటనే హద్దులు నిర్ణయించి చుట్టూ ట్రెంచ్ చేయాలన్నారు. అనంతరం తహ సీల్‌లో కమలాపురం- మంగపేట గ్రామాల మధ్య గోదావరి తీరానికి నిర్మించే కరకట్టకు సంబంధించి భూములు కోల్పోయే రైతులతో కలెక్టర్ సమావేశమయ్యారు. గత సంవత్సరం భారీ వర్షాల వల్ల వరదలకు గోదావరి పొంగి తీరం కోతకు గురై రైతులు నష్టపోతున్న విష యాన్ని గుర్తు చేశారు. కోతలు పునరావృతం కాకుండా ఇక్కడి పుష్కరఘాట్ నుంచి ఎగువన 3 కిలోమీటర్ల మేర కరకట్ట నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. భూము లు కోల్పోయే రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. కరకట్ట నిర్మాణానికి సహకరిం చాలని రైతులను కోరారు. దీనికి ముందు మ ల్లూరు ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి తుల రవి, ఇరిగేషన్ డీఈ ఆర్ రవికుమార్, తహసీల్దార్ వీరస్వామి, ఎంపీడీవో కృష్ణప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్ రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

వాజేడు, ఏప్రిల్ 23 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని మొరుమురుకాలనీ, అరుణచలపురం, నాగారం, కొంగాల, ఎడ్జర్లపల్లి, ప్రగళ్లపల్లి, పూసూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంగళవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి తహసీల్దార్ శ్రీరాముల శ్రీని వాస్ సందర్శించారు. ర్యాంపులు, విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యాలను పరిశీ లించారు. వసతులు లేని చోట తక్షణమే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మంజూరైన కరెంట్ పిట్టింగ్ పనులు వారం రోజుల్లో పూర్తయ్యేలా చూడాలని ప్రధానోపాధ్యా యులకు సూచించారు. ఆయన వెంట గిర్దావర్ కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్లు తాటి బాలకృష్ణ, కుందమల్ల నాగరాజు ఉన్నారు.

భూపాలపల్లి రూరల్ : మున్సిపల్ 2వ వార్డులో మాజీ సీఎం కేసీఆర్ ఇంటర్వ్యూను వీక్షిస్తున్న బీఆర్ఎస్ యువ నాయకులు

పెళ్లి ఆపాలని మహిళా సంఘాల నిరసన

ములుగు, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ) : పెళ్లి పేరుతో యువతిని యోసం చేసి మరో పెళ్లికి రెడీ అయిన వ్యక్తి వివాహాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ములుగు జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మహిళా సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం సభ్యురాలు గొట్టెముక్కల ఈశ్వరి, న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి బొమ్మెడ సాంబయ్య మాట్లాడారు. ములుగు మండలం కాసిందేవిపేట గ్రామానికి చెందిన కట్ల తిరుపతి వెంకటాపూర్ మండల కేంద్రానికి చెంది న మంద అర్చనను పెండ్లి చేసుకుంటానని చెప్పి రెండేళ్లుగా కాపురం చేశాడని తెలిపారు. పెండ్లి మాట ఎత్తేసరికి దాటవేస్తూ కేశవాపురం గ్రామా నికి చెందిన మరో యువతితో నేడు పెళ్లికి సిద్ధమ య్యాడని ఆరోపించారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న తిరుపతి గతంలో కూడా ముగ్గురు అమ్మాయిల జీవితాలతో ఆడుకున్నాడని వారు తెలిపారు. కలెక్టర్, ఎస్పీ స్పందించి వివాహాన్ని నిలిపివేసి అర్చనకు న్యాయం చేయాలని కోరా రు. లేకపోతే అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.

రైస్ మిల్లుల తనిఖీ

ములుగు రూరల్ : రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న పౌర సరఫరాల శాఖ అధికారులు

ములుగురూరల్/ వాజేడు/ వెంకటాపురం (నూగూరు), ఏప్రిల్ 23 : ములుగు జిల్లాలోని పలు రైస్ మిల్లులను మంగళవారం పౌర సంబంధాల శాఖ మేనేజర్ బీ రాంపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మల్లంపల్లిలోని అచ్యుత రైస్ ఇండస్ట్రీస్, లింగాపూర్‌లోని ఆదిత్య రైస్ ఇండస్ట్రీని పరిశీ లించి ధాన్యం వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లర్లు నిబంధనల మేరకు ధాన్యం దిగుమతి చేసుకోవా లన్నారు. గతంలో బాకీ ఉన్న సీఎంఆర్ బకాయి లను ఎఫ్‌సీఐకి మే 3లోగా తిరిగి చెల్లించాలని సూచించారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్ప వని హెచ్చరించారు. అలాగే వాజేడు మండలం చెరుకురు గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగా ణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ధాన్యం తనిఖీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతి లారీని క్షుణ్ణంగా పరిశీలించి వాటి వివరాలు రిజి స్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. వెంక టాపురం (నూగూరు) మండలంలోని శివా పురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఎస్‌వో తనిఖీ చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవ ద్దని ఆఖరి గింజవరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఆయన వెంట ములుగు డీటీ రాంచందర్, సొసైటీ సెక్రటరీ సత్యనారాయణ, సిబ్బంది పూర్ణ ఉన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

పలిమెల, ఏప్రిల్ 23 : వైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేసి పలిమెల మండలాన్ని అగ్రస్థా నంలో నిలపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డీఎంహెచ్‌వో) చల్లా మధుసూదన్ సూచించారు. మంగళవారం పంకెన ఆరోగ్య ఉప కేంద్రంలో అంబటిపల్లి పీహెచ్‌సీ పరిధి పలిమెల, పంకెన, నీలంపల్లి ఆరోగ్య ఉప కేంద్రాల సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులు నమోదు, నవజాత శిశు వుల సంరక్షణ, జాతీయ ఆరోగ్య ఉప కేంద్రాల అభి వృద్ధి చేపట్టాలన్నారు. ఆయన వెంట వైద్యులు శ్రీదేవి, ఉమాదేవి, నాగరాణి, రామారావు, భాను ప్రకాశ్, డీపీవో చంద్రమౌళి, డీడీఎం మధుబాబు తదితరులున్నారు.

నాణ్యమైన విద్యుత్‌ను అందజేయాలి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 23 : విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలకు నాణ్యమైన కరెంట్ ఇవ్వాలని టీఎస్ ఎస్పీడీసీఎల్ జీఎం (క మర్షియల్) బీకంసింగ్ సూచించారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని సింగరేణి గనుల వృత్తి శిక్షణ కేంద్రం కాన్ఫరెన్స్ హాల్లో భూపాలపల్లి ఆప రేషన్ సర్కిల్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న జేఎ ల్ఎం, ఏఎల్ఎం, లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్, సీని యర్ లైన్‌మెన్, ఫోర్మెన్లకు శిక్షణ, అవగాహన సద స్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్ల మరమ్మ తుల సమాచారాన్ని ప్రజలకు ముందస్తుగా ఇవ్వా లన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఎస్ఈ బీ మల్సూర్‌నాయక్, డీఈ డీ నాగరాజు, ఏడీలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు

ములుగురూరల్, ఏప్రిల్ 23 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఈ నెల 8 నుంచి 23వరకు బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు డీఎంహె చ్‌వో అప్పయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. ట్రైబల్, సోషల్, బీసీ వెల్ఫేర్ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లోని 2,647మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 119 మందికి కళ్ల అద్దాలు అవసరమని నిర్ధారించినట్లు చెప్పారు. మరో 19మంది కంటి సంబంధిత సమ స్యలతో బాధపడుతున్నట్లు గుర్తించి వరంగల్ ప్రాంతీయ కంటి దవాఖానకు రెఫర్ చేసినట్లు పేర్కొన్నారు.

వెంకటాపూర్ : విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్న డీఈవో పాణిని

విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేసిన డీఈవో

వెంకటాపూర్/ గోవిందరావుపేట, ఏప్రిల్ 23 : మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు డీఈవో పాణిని ప్రోగ్రెస్ కార్డులు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదువాల న్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు రాధిక, సలేంద్రం, డీసీఈబీ అసిస్టెంట్ సెక్ర టరీ విక్రమ్‌రాజు, ఉపాధ్యాయులు జనగాం బాబురావు, కిరణ్, పిరోజ్, చేరా లు, మహేశ్, శ్రీనివాస్, అంబేద్కర్, వేణు, రాజయ్య, అమ్మ పాఠశాల విద్యాక మిటీ చైర్మన్లు పాల్గొన్నారు. పాలంపేట పాఠశాలలో విద్యార్థులకు అమ్మ పాఠ శాల కమిటీ చైర్మన్ పంతుల గాలమ్మ విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజే శారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు టీ ప్రభాకర్, కోకిల శ్రీరంగం, ఉపాధ్యా యులు అనిత, కృష్ణమూర్తి, వీ రమేశ్, వేణు. రమేశ్ పాల్గొన్నారు. ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ గోవిందరావుపేట మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంఈవో గొంది దివాకర్ మంగళవారం ప్రోగ్రెస్ కార్డులను పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం లో బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. కార్య క్రమంలో హెచ్ఎంకే రఘురాం, మానిటరింగ్ నోడల్ ఆఫీసర్ సోమారెడ్డి, ఉపా ధ్యాయులు కన్నయ్య, రమేశ్, సూర్య, రాజు, రమేశ్, విష్ణు, రజిత పాల్గొన్నారు.

శ్రావణి మృతి తీరని లోటు

గణపురం, ఏప్రిల్ 22 : మండలంలోని కర్కపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రావణి మృతి తీరని లోటని డీఎల్‌పీవో వీరభద్రం అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సంతాప సభలో ఆయన పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ తమ సహోద్యోగి అకాల మరణాన్ని తాము జీర్ణించుకోలేకపోతు న్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, జీపీ కార్యదర్శులు హరిచం ద్రారెడ్డి, ఉమ్మల్ల విజేందర్, ముక్కెర హేమంత్, నవీన్, తీగల రాజు, రాకేశ్, గౌతమి, శరత్‌చంద్ర, షఫీ, అజయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోదావరికి హారతి

గోదావరి మాతకు హారతి ఇస్తున్న అర్చకులు

కాళేశ్వరం, ఏప్రిల్ 23 : శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి ఆలయం ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా గోదావరి మాత కు ప్రత్యేక హారతి ఇచ్చారు. మంగళవారం సాయంత్రం అర్చకులు ఆలయం నుంచి మంగళవాయిద్యాల నడుమ గోదావరి వద్దకు వెళ్లి నదీ మాతకు ప్రత్యేక పూజలు చేసి, పూలు, పండ్లు, వాయనంతో పాటు పంచ హారతి ఇచ్చారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూ కబ్జా కేసు విచారణ ముమ్మరం

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 23 : కొంపెల్లి భూ కబ్జా కేసు విచారణను భూపా లపల్లి పోలీసులు ముమ్మరం చేశారు. మండలంలోని కొంపెల్లి శివారు సర్వే నంబర్ 186/1లోని బీసీ కా లనీకి సంబంధించిన భూమిని కొత్త హరిబాబు, కొత్త దశరథం, కట్ల పూర్ణచందర్, మరి కొందరు కబ్జా చేశారని ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ఆధ్వర్యంలో పోలీసులు సంబంధిత భూమిని పరిశీలించి కబ్జా జరిగినట్లు నిర్ధారించి కేసులు నమోదు చేశారు. మంగళవారం కట్ల పూర్ణచందర్‌ను అరెస్ట్ చేసి భూపాలపల్లి సీఐ నరేశ్‌కుమార్ పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు.

రైతును కాటేసిన పాము

గణపురం, ఏప్రిల్ 23 : పొలం పనులు చేస్తున్న రైతును పాము కాటేసిన ఘటన మండలంలోని లక్ష్మీరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన మేడిపల్లి సతీశ్‌గౌడ్ రోజులాగే పొలంలో పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో పాము కాటు వేయడంతో రక్తస్రా వానికి గురైన ఆయనను సమీపంలో ఉన్న వారు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రం లోని ప్రధాన ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

వెంకటాపురం (నూగూరు), ఏప్రిల్ 23 : మండలంలోని జిల్లాకాలనీ గ్రామ శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. చర్ల మండలం గొంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మణ్ రావు, అతని భార్య సత్యవతి (45)తో ద్విచక్ర వాహనంపై వాజేడు మండలం కొప్పూరులోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా జిల్లా కాలనీ సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి కిందపడిపోయారు. ఈ ఘటనలో సత్యవతి అక్కడికక్కడే మృతి చెందగా లక్ష్మణ్‌రావుకు గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ మండల కో ఆర్డినేటర్‌గా నియామకానికి ధన్యవాదాలు

నరసింహనాయక్

గోవిందరావుపేట, ఏప్రిల్23 : బీఆర్ఎస్ మండల కో ఆ ర్డినేటర్‌గా తనను నియమించిన మాజీ మంత్రి సత్యవతిరా థోడ్, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, రైతు కో ఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్‌రెడ్డికి నరసింహనాయక్ మంగళవారం ధన్యవాదాలు తెల